విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

సోమవారం 11, డిసెంబరు 2023 4 పేజీలు

లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు రూ.5లక్షలు అందచేసిన ఎమ్మెల్యే

కనుపూరుపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు పరిశీలన

నీటి విడుదలకు సహకరించిన సీయంకు ధన్యవాదాలు

విశాలాంధ్ర-ఆత్మకూరు : గత రెండు సంవత్సరాల క్రితం కురిసిన వర్షాలతో కనుపూరుపల్లి వద్దనున్న లిఫ్ట్ ఇరిగేషన్ కొంత దెబ్బతింది. రైతులు, వైఎస్సార్సీపీ నాయకులు ఈ విషయమై తమ దృష్టికి తీసుకురావడంతో రైతుల భాగస్వామ్యానికి తోడు ఆత్మకూరు డెవలప్ మెంట్ ఫోరం ద్వారా రూ.5లక్షలు, జిల్లా కలెక్టర్ ద్వారా మంజూరు చేసిన నిధులతో లిఫ్ట్ ఇరిగేషన్ పునరుద్దరణ పనులు నిర్వహించాం. దీంతో రైతుల సాగునీటి సమస్యలు పరిష్కారం కానున్నట్లు ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆత్మకూరు మండలం కనుపూరుపల్లి సమీ పంలో ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ పనులను రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో కలసి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే మేకపాటి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటిని విడుదల చేశారు. అనంతరం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ గత మూడు నెలల క్రితం రైతులు, ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్సీపీ నాయకులు కనుపూరుపల్లి లిఫ్ట్

2లో

టీడీపీ లక్ష్యాలు, మ్యానిఫెస్టోను క్షుణ్ణంగా ప్రజలకు వివరించండి

చంద్రబాబునాయుడు టెలికాన్ఫరెన్స్‌లో నెల్లూరు టీడీపీ శ్రేణులకు దిశా నిర్దేశం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ, తదితర కార్యక్రమాల ప్రచారంలో నెంబర్ 1లో ఉన్నారని టీడీపీ అధినేత చంద్రబాబు ప్రశంసించారు. ఇలాగే కష్టపడి పని చేసి 2024లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి తెచ్చుకుందాం అన్నారు. మాజీ మంత్రి నారాయణతో పాటు అబ్దుల్ అజీజ్, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డితో చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. తెలుగుదేశంపార్టీ లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మాజీ మంత్రి పొంగూరు నారాయణ చేపడుతున్న సేవలు భేషుగ్గా ఉన్నాయని టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కొనియాడారు. ఆదివారం నెల్లూరు టీడీపీ శ్రేణులతో ఆయన టెలీకాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ ప్రసంశల జల్లు కురిపించారు. టీడీపీ లక్ష్యాలు, మ్యానిఫెస్టోను క్షుణ్ణంగా ప్రజలకు వివరించడంలో మాజీ మంత్రి నారాయణతో పాటు టీడీపీ శ్రేణులు ముందంజలో ఉన్నారని ప్రశంసించారు. బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ, బీఎల్ఏ, బూత్ ఇన్‌చార్జ్‌లు, క్లస్టర్ ఇంన్‌చార్జ్, యూనిట్ ఇన్‌చార్జ్‌లకు ఓటర్ల నమోదుపై అవగాహన కల్పించడంలో గానీ, నూతన ఓటర్లను చేర్పించడం, చేర్పులు-మార్పులు సరి చేయిస్తూ, క్షేత్రస్థాయిలో మాజీ మంత్రి నారాయణ పర్యటిస్తూ అవగాహన కల్పిస్తున్న తీరు ఎంతో చక్కగా ఉందన్నారు. ఓ ప్రణాళికబద్ధంగా ముందుకెళుతున్న నారాయణ విధానంగా భేషుగ్గా ఉందని అభినందించారు. అదేవిధంగా ఇటీవల వచ్చిన మిచౌంగ్ తుఫాన్ వల్ల నష్టపోయిన బాధితులనుఆదుకోవడంలోగానీ,బాధితులకుచేయూతనివ్వడంలో గానీ నారాయణ చేస్తున్న సేవలు, ఇందుకు సహకరిస్తున్న నెల్లూరు టీడీపీ శ్రేణుల పనితీరు అభినందనీ యమన్నారు. ఇలాగే అందరు కలిసికట్టుగా పని చేసి రానున్న 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తెచ్చుకుు విధంగా పని చేయాలని చంద్రబాబునాయుడు

2లో

చంద్రబాబు హయాంలో రైతన్న దగా -మంత్రి కాకాణి విమర్శ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:మీ హయాంలో ఏం చేశారో..మా హయాంలో ఏం చేశారో చర్చిద్దాం..దమ్ముంటే ఈ చర్చకు చంద్రబాబే రావాలి అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి సవాల్ విసిరారు. నెల్లూరులోని వైసీపీ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తుఫాన్ పలు జిల్లాల్లో నష్టాన్ని కలిగించింది ప్రభుత్వం ముందు జాగ్రత్తలు తీసుకొని తీర ప్రాంతాల్లోని వారిని పునరావాస కేంద్రాలకు తరలించిందన్నారు. అందువల్లే పెద్ద నష్టం తప్పింది అంతేగాక ప్రజాజీవనానికి కూడా ఆటంకం లేకుండా చూశాంవిద్యుత్‌కు సంబంధించి అపార నష్టం జరిగిందని తెలిపారు. ఇతర జిల్లాల నుంచి సిబ్బందిని పిలిపించి పునరుద్ధరణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేస్తున్నాంముఖ్యమంత్రి జగన్ కూడా స్వయంగా తుఫాను ప్రభావిత ప్రాంతాలను సందర్శించారు. బాధితులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు.చంద్రబాబు కూడా వరద బాధిత ప్రాంతాల్లో పర్యటించారు.విపత్తులు వచ్చినప్పుడు ప్రజలను ఆదుకోకుండా విమర్శలు చేయడం సరికాదుటిడిపి నాయకులు ఇళ్లలోంచి బయటకు రాలేదుకేవలం మీడియా సమావేశాలకి పరిమితమయ్యారు. ఇందులో కూడా బెదిరింపులు.బ్లాక్ మెయిల్ చేశారు.చంద్రబాబు హయాంలో రైతును పట్టించుకోలేదు.రైతులనుమోసంచేయడంవ్యవసాయందండగ.ఉచిత విద్యుత్ కష్టం అంటూ ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మాట్లాడారుఇప్పుడు నష్టపరిహారంపైతప్పుడులెక్కలు చెబుతున్నారు. చంద్రబాబు హయాంలో కంటే జగన్ అధికంగా నష్ట పరిహారాన్ని చెల్లిస్తున్నారు.చంద్రబాబు కు పచ్చ మీడియా డైరెక్షన్ ఇస్తోందివాళ్ళు చెప్పినట్టు మాట్లాడుతున్నారుకేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఇన్ పుట్ సబ్సిడీని కూడా చంద్రబాబు దారి మళ్లించారు.పంట నష్టాలకు సంబంధించి రైతులకు బీమా చెల్లిస్తున్నాం. అని మంత్రి తెలిపారు.. విలేకరులు అడిగిన ఒక పుస్తకం ఆయన సమాధానం ఇస్తూ బంగాళదుంపలను ఈ ప్రాంతంలో ఏమని అంటారని మాత్రమే జగన్ అడిగారు. చంద్రబాబు ఫోటోలకు ఫోజులు ఇచ్చే ముఖ్య మంత్రి. అయితేప్రజలతో మమేకమయ్యే ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి అని మంత్రి తెలిపారు. రైతురథం.నీరు చెట్టు కింద నిధులను టిడిపినేతలు దుర్వినియోగం చేశారు. పంటనష్టాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో వివరాలు సేకరించి వివరాలను రైతు భరోసా కేంద్రంలో ప్రదర్శిస్తున్నాం ఎవరికైనా అన్యాయం జరిగితే వెంటనేస్పందిస్తున్నాంరైతులు పండించే పంటలకు మద్దతు ధరను ప్రభుత్వం ప్రకటిస్తుందిఏదో ఒక విధంగా ప్రభుత్వంమీద బురద చల్లాలని తపనతోనే చంద్రబాబు లోకేష్‌లు విమర్శలు చేస్తున్నారు. లోకేష్‌కు కందిపప్పు పెసరపప్పుకు తేడా తెలియదని ఎద్దేవా చేశారు. రైతుల సంక్షేమంపై చంద్రబాబుతో చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు. పూర్తి వివరాలతో వస్తాను.మీ హయాంలో ఏం చేశారో మాహయాంలో ఏం చేశామో చర్చిద్దాం దమ్ముంటే ఈ చర్చకు చంద్రబాబే రావాలి చంద్రబాబు మాట్లాడినవి అవాస్తవాలని నిరూపించేందుకు సిద్ధంగా ఉన్నాం.. దమ్ముంటే నా సవాల్ ను స్వీకరించాలని కాకాని గోవర్ధన్ రెడ్డి సవాల్ విసిరారు.

బిజెపి మాటలకు మోసపోవద్దు-సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య

విశాలాంధ్ర-కందుకూరురూరల్:బీజేపీ మోసపూరిత మాటలను నమ్మవద్దని, ఇప్పటికే రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిందని సీపీఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య పేర్కొన్నారు. సీపిఐ కార్యాలయంలో సిపిఐ కందుకూరు నియోజకవర్గ సహాయ కార్యదర్శి పి. బాల కోటయ్య అధ్యక్షతన సిపిఐ శాఖ కార్యదర్శుల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా దామా అంకయ్య మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. నల్లధనం బయట పెడతానని చెప్పి నోట్లు మార్పిడి చేసిన నరేంద్ర మోడీ సామాన్య ప్రజలను ఇబ్బందులు పెట్టారే తప్ప నల్లధనం బయట పెట్టలేదని ఆయన అన్నారు. ప్రజల ధనాన్ని కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేస్తు ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేశారని ఆయన అన్నారు. వాటిని తిప్పికొట్టే విధంగా భారత కమ్యూనిస్టు పార్టీ అనేక పోరాటాలు చేసిందని ఆయన గుర్తు చేశారు. దేశంలోని పలు రాష్ట్రాలలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో బిజెపి గెలిచినా ఓట్ల శాతం తగ్గిందని ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఆయన అన్నారు. బిజెపికి ఓట్ల శాతం తగ్గడంతో ఆర్ఎస్ఎస్ మత విద్వేషాలకు పాల్పడుతుందని వాటిని తిప్పికొట్టేందుకు ప్రజల సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి తన అధికారం కోసం బిజెపికి వంత పలుకుతూ రాష్ట్ర ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తున్నాడని ఆయన ఆరోపించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా సంక్షేమ పథకాలని చెబుతూ మోసం చేస్తూ ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని ఆయన అన్నారు. సిపిఐ శాఖ కార్యదర్శులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు చేస్తున్న మోసాలను వివరిస్తూ ముందుకు పోవాలని ఆయన పిలుపునిచ్చారు. డిసెంబర్ నెల ఆఖరి లోపు పార్టీ సభ్యత్వం పెంచే దిశగా శాఖా కార్యదర్శులు పనిచేయాలని ఆయన అన్నారు. ఇటీవల వచ్చిన తుఫానుకు ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని వారికి సహాయ సహకారాలు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తన ప్యాలస్ కు పరిమితం అయ్యారే తప్ప తుఫాన్ ప్రభావిత ప్రాంతాల ప్రజల బాగోగులను స్వయంగా తెలుసు కోకపోవడం చాలా బాధాకరమని ఆయన అన్నారు. రైతు సంఘం రాష్ట్ర నాయకులు కే వీరారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కరువు ప్రాంతాలను గుర్తించి వాటిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో రామతీర్థం నుండి వస్తున్న త్రాగునీరు కొన్ని ప్రాంతాలకే పరిమితమైందని అందరికీ అందటం లేదని ఆయన తెలిపారు. ఈ సంవత్సరం వర్షపాతం తక్కువగా ఉండడంతో రైతులు పంటలను వేసేందుకు అనేక

2లో

కాలువలు తవ్వనందునే నారు మళ్ళు మునక

రైతు సంఘం నాయకులు షాన్ వాజ్ ఉద్ఘాటన

విశాలాంధ్ర-ముత్తుకూరు:సర్వేపల్లి నియోజకవర్గంలో సాగునీటి, డ్రైన్ కాలువలు తవ్వనందున రైతులు వేసిన పంటలు, నార్లు, నాట్లు వరద నీట మునిగాయని అందువల్ల రైతులు నష్టపోవలసిన దుస్థితి నెలకొందని రైతు సంఘం జిల్లా కార్యదర్శి షేక్ షాన్ వాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం స్థానిక సిపిఐ మండల కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద పంట పొలాలకు సాగునీరు అందించే ప్రతి కాలువను తవ్వించాలని పలుమార్లు మండల, జిల్లా ఉన్నతాధికారులకు నివేదించిన వారు తవ్వించామంటూ తప్పుడు సమాచారం ఇచ్చారు తప్ప క్రింది స్థాయిలో పనులు జరగలేదన్నారు. అలాగే డ్రైన్లు కూడా తవ్వించకపోవడం వల్ల తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాల వరదనీరు సాఫీగా వెళ్లలేకపోయిం దన్నారు. వరదనీరు సాఫీగా వెలనందున సర్వేపల్లి నియోజకవర్గం లోని మనుబోలు, వెంకటాచలం, ముత్తుకూరు, తోటపల్లి గూడూరులో రైతులు వేసిన వరి పంట, వరి నాట్లు, నారు ముళ్ళు, వేరుశనగ పంట, కూరగాయలు, ఆకు కూరల పంటలు పూర్తిగా దెబ్బ తిన్నాయన్నారు. కౌలు రైతులు మరింతగా దెబ్బతిన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 30 వేలవంతన నష్టపరిహారం ప్రభుత్వం అందజేయాలని, అలాగే ఇచ్చిన రుణాలను రద్దు చేయాలని, తిరిగి రైతులు పంటలు వేసుకునేందుకు రుణాలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే ఆక్వా రైతులు కూడా నష్టపోయారని తెలిపారు. విద్యుత్ సరఫరా నాలుగు రోజులపాటు లేకపోవడంతో రైతులు వేసిన రొయ్యలు అనేకం చనిపోయాయని, అలాగే ఆక్వా చెరువుల్లో వర్షపు నీరు పడడంతో నీటిలో ఉప్పు శాతం తగ్గి రొయ్యలు చనిపోవడం జరిగిందన్నారు. ఆకువ రైతులకు కూడా నష్టపరిహారాన్ని అందించాలని ఆయన డిమాండ్ చేశారు. మంత్రి తన సొంత నియోజకవర్గంలో జరిగిన నష్టాన్ని పూర్తిస్థాయిలో రైతులకు అందేలా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. వాలంటీర్లు జగనన్న పథకాలను మాత్రం ప్రచారం చేస్తున్నారని, అయితే తుఫాను కారణంగా నష్టపోయిన ప్రజల, రైతుల సమాచారాన్ని మాత్రం ప్రభుత్వానికి ఇవ్వడం లేదని అన్నారు. వాలంటరీ వ్యవస్థ కేవలం ఓట్లను మాత్రమే తొలగించడం జరుగుతుందని, ఎందుకు మాత్రమే వారు ఉపయోగపడుతున్నారని తెలిపారు. సిపిఐ మండల కార్యదర్శి

2లో

టీడీపీ లక్ష్యాలు, మ్యానిఫెస్టోను క్షుణ్ణంగా ప్రజలకు వివరించండి

(మొదటి పేజీ తరువాయి)

నెల్లూరు టీడీపీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.అనంతరం టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుతో నెల్లూరు టీడీపీ పార్లమెంటు జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, నారాయణ కాలేజ్ జీఎం విజయభాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి మాట్లాడారు. మాజీ మంత్రి పొంగూరు నారాయణ సారథ్యంలో క్షేత్రస్థాయిలో టీడీపీ లక్ష్యాన్ని ప్రజల దరి చేర్చేందుకు శ్రమిస్తామని చెప్పారు. టీడీపీ ధ్యేయాన్ని వివరిస్తూ ప్రతి గడపకు వెళ్ళినప్పుడు అనూహ్య స్పందన వస్తుందని వారు చంద్రబాబుతో టెలీకాన్ఫరెన్స్‌లో చెప్పారు.ఈసారిటీడీపీకే ఓటు వేస్తామని ప్రజలే భరోసా ఇస్తున్నారని తెలిపారు.2024 ఎన్నికల్లో నెల్లూరు నుండిభారీ మెజారిటీ టీడీపీకి అందజేసేలా పనిచేస్తామని మాజీ మంత్రినారాయణతో పాటు టీడీపీ శ్రేణులుచంద్రబాబునాయుడుకు తెలియజేశారు.

కాలువలు తవ్వనందునే నారు మళ్ళు మునక

(మొదటి పేజీ తరువాయి)

తుంగ ఏడుకొండలు మాట్లాడుతూ మండలంలో 5000 ఎకరాల్లో నారుమళ్లు, 1700 ఎకరాల్లో రైతులు వేసిన వరి నాట్లు, వేరుశనగ పంట దెబ్బతిన్నని వెంటనే రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు కాకి వెంకట శేషయ్య, వెంకటరమణయ్య, స్థానిక నాయకులు ఆదిశేషయ్య తదితరులు పాల్గొన్నారు.

బిజెపి మాటలకు మోసపోవద్దు

(మొదటి పేజీ తరువాయి)

ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులలో తుఫాను రావడంతో వేసిన పంటలు కూడా నష్టపోయారని వారిని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కందుకూరు నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్ బాబు, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి వై.ఆనంద్ మోహన్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ హుస్సేన్,ఎం లక్ష్మీనారాయణ, ఏఐవైఎఫ్ ఉపాధ్యక్షులు కల్వకూరి హరిబాబు, శాఖా కార్యదర్శులు నత్తా రామారావు, బొల్లోజుల బాల బ్రహ్మాచారి, నీలి శెట్టి నరసయ్య, రవి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు రూ.5లక్షలు అందచేసిన ఎమ్మెల్యే

(మొదటి పేజీ తరువాయి)

ఇరిగేషన్ పునరుద్దరణ పనుల విషయమై తమ దృష్టికి తీసుకురావడం జరిగిందని అన్నారు. సుమారు 1400 ఎకరాల ఆయకట్టుకు నీటిని అందించే ఈ లిఫ్ట్ ఇరిగేషన్ పనుల పునరుద్దరణ పనులను చేపట్టేందుకు సమిష్టి భాగస్వామ్యంతో ముందుకొచ్చినట్లు వివరించారు. కనుపూరుపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ పునరుద్దరణ కోసం రూ.15లక్షల వరకు ఖర్చు అవుతుందని, రూ.5లక్షలు రైతుల భాగస్వామ్యంతో పాటు ఏడీఎఫ్ ద్వారా రూ.5లక్షలు అందచేయడం జరిగిందని, మరో రూ.5లక్షలు జిల్లా కలెక్టర్ తో మాట్లాడి మంజూరు చేయించి పునరుద్దరణ పనులు పూర్తి చేయించనున్నట్లు వివరించారు.అన్నమయ్య ప్రాజెక్ట్ నుండి 2 టీయంసీలు, మిగిలినవి సోమశిల జలాశయం మిగులు జలాల ద్వారా సోమశిల ఉత్తర, దక్షిణకాలువల ద్వారా నియోజకవర్గంలోని ఏఎస్ పేట మండలం వరకు నీటిని విడుదల చేస్తున్నట్లు వివరించారు. గతంలో ఆత్మకూరు నియోజకవర్గానికి ఆరు టీయంసీల నీటిని కేటాయించినట్లు వివరించారు. సోమశిల జలాశయంలో 34 టీయంసీల నీటి నిల్వ ఉందని, ఆ నీటిని కావలి, కనుపూరు కెనాల్, డెల్టాలకు అందించాల్సి ఉందని, ఇందుకోసం అందరం సమన్వయంతో అవసరమైన మేరకే సాగునీటిని వినియోగించేలా చర్యలు తీసుకుందామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ ఆర్ వెంకటేశ్వర్లుతో పాటు వైఎస్సార్సీపీ నాయకులు పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, జెసీయస్ కన్వీనర్ డాక్టర్ ఆదిశేషయ్య, బట్టేపాడు సొసైటి చైర్మన్ బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి, వాశిపల్లి లక్ష్మిరెడ్డి, పులిమి రమేష్ రెడ్డి, రాచగొర్ల శంకరయ్యయాదవ్, తోడేటి అశోక్, శ్రీనివాసులునాయుడు, ఇందూరు రాజారెడి, సర్పంచ్ బోలిగర్ల వెంకటేశ్వర్లు, గడ్డం శ్రీనివాసులరెడ్డి, ఏడెం శ్రీనివాసులరెడ్డి, నోటి వినయ్ కుమార్ రెడ్డి, ఆంద్రా రాజశేఖర్ రెడ్డి, చిల్లూరు వెంకటేశ్వర్లు, పెంచలయ్య తదితరులు ఉన్నారు.

చిన్ననాటి మిత్రులను కలవడం సంతోషంగా ఉంది:మంత్రి గోవర్ధన్ రెడ్డి

విశాలాంధ్రబ్యూరోనెల్లూరు:ఆదివారం స్థానిక ఒక హొటల్లో వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో1978-79 సంవత్సరంలో పొదలకూరులోని దువ్వూరు నారాయణరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన విద్యార్థినీ విద్యార్థుల ఆత్మీయ కలయిక జరిగింది. ఈ పూర్వ విద్యార్థుల కలయికలో కాకాని గోవర్ధన్ రెడ్డి తో పాటు డిఎన్ఆర్ ఉన్నత పాఠశాలలో చదివిన అనేక మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ 2014, 2019 సంవత్సరాల్లో జరిగిన ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి బీఫామ్ ఇవ్వడంతో ఎమ్మెల్యేగా గెలిచానని ఆ తరువాత మంత్రి పదవి కూడా ఇచ్చి 4 శాఖలను కేటాయించారని ఆయన పేర్కొన్నారు. ఆయా శాఖలలోతనతోపాటు18 మంది ఐఏఎస్ అధికారులు పనిచేస్తున్నారని చెప్పారు.తన బ్యాచ్ మేట్లను, గురువులను మంత్రి దుశ్శాలువా మెమెంటో తో సత్కరించారు. మంత్రి స్థానానికి ఎదిగిన మంత్రి గోవర్ధన్ రెడ్డిని బ్యాచ్ మెట్లు ఘనంగా సత్కరించారుఈ కార్యక్రమంలో గురువులు సుబ్బరామిరెడ్డి జోసఫ్ బ్యాచ్ మేట్స్ కామేష్, సూరి, రాంప్రసాద్, సుజానమ్మ ,పలువురు ఉన్నారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయికకువచ్చిన అందరికీ మంత్రి ధన్యవాదాలు తెలిపారు.

శ్రీ చైతన్యలో ఘనంగా ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం

విశాలాంధ్ర - కావలి : స్థానిక శ్రీ చైతన్య డిగ్రీ కాలేజీలో ఆదివారం ప్రపంచ మానవ హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల డైరెక్టర్ పి జానకి రామ్ మాట్లాడుతూ నేటి సమాజంలో మానవ హక్కుల ఆవశ్యకత, మానవ హక్కుల ఆవిర్భావం, హక్కులు, బాధ్యతలు అనేవి ఒక నాణానికి బొమ్మ బొరుసువంటివని పేర్కొన్నాడు. అలాగే ఈ కార్యక్రమంలో మానవ హక్కులు, వినియోగదారుల ఫోరం నెల్లూరు జిల్లా ప్రెసిడెంట్ పైడి కాంతారావు మాట్లాడుతూ ఈ మానవ హక్కుల ఆవశ్యకతను ఐక్యరాజ్యసమితి 1948 డిసెంబర్ 10న గుర్తించడం జరిగిందని, ఆ రోజు నుంచి మానవ హక్కుల దినం జరుపుకోవడం జరుగుతుందన్నారు. మానవ హక్కులనేవి వ్యక్తుల పౌర, రాజకీయ, ఆర్థిక, సాంఘిక సాంస్కృతికపరమైనవన్నారు. పౌరహక్కుల్లో జీవించే హక్కు అనేది అత్యంత ముఖ్యమైనదని, ఆధునిక యుగములో పాలకులు, ప్రభుత్వాలు తమ ప్రజల మానవ హక్కులను హరించడం పరిపాటిగా మారిందన్నారు.రాజనీతిశాస్త్ర అధ్యాపకులు బైనబోయిన మోహన్ రావు మాట్లాడుతూ నేటి సమాజంలో ఉన్నత వర్గాలకు చెందినటువంటి వారు తాము అందరికంటే ఉన్నత వర్గానికి చెందిన వారము అనే దుహంకారం మానవ హక్కుల ఉల్లంఘనకి దారితీస్తుం దన్నారు. అర్థశాస్త్ర అధ్యాపకులు మాధవరావు మాట్లాడుతూ వ్యక్తుల మధ్య జాతి, మత, కుల వివక్షత ఉండరాదని దక్షిణాఫ్రికాలో నెల్సన్ మండేలా జాతి వివక్షత కోసం పోరాటం చేశాడని పేర్కొన్నాడు. వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు షేక్ రఫీ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని మంచి పాలకులను ఎన్నుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

రాగాల పల్లకి ద్వితీయ వార్షికోత్సవం

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ :రాగాల పల్లకి ఆధ్వర్యంలో ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం నెల్లూరు రేబాలవారి వీధి లోని సుస్వరవరల్డ్ ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం కళా వేదిక నందు వివిధ జిల్లాలకు చెందిన గాయనీ గాయకులు సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈసందర్భంగా శ్రీరామరాజు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ పేర్నపాటి శ్రీరామరాజు మాట్లాడుతూ సంగీతంతో సర్వ రోగాలు మాటుమాయం అవుతాయని తెలిపారు. డాక్టర్ కొండూరు హరినారాయణ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కొండూరు హరినారాయణ రెడ్డి మాట్లాడుతూ కళాకారులకు ఇచ్చే నిజమైన బహుమతి ప్రోత్సహం ఒక్కటేనని, అటువంటి కళాకారులను ప్రోత్సహించాలని కోరారు. ఈకార్యక్రమంలో పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు, రచయిత కె.మురళీమోహన్ రాజు, గ్రూప్ అడ్మిన్ రాహుల్ బాబు, లక్ష్మణ్ రాజు, పి.కృష్ణవేణి,ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర వివిధ జిల్లాలకు గాయనీ గాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరకులు పంపిణీ

విశాలాంధ్ర - కావలి : డి.ఆర్ విశ్వోదయ సేవా సమితి ఆధ్వర్యంలో కావలి పట్టణం వెంగళరావు నగర్ లోని సంస్థ కార్యాలయంలో 60 మంది నిరుపేద వృద్ధులకు 60 వేలు విలువ చేసే బియ్యం, వంటింటి సరుకులు ఆదివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కావలి పాతవూరు రాజీవ్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ మేఘనాద్ చౌదరి విచ్చేసి నిరుపేద వృద్దులకు బియ్యం, నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో విశ్వోదయ రెక్టార్ వినయకుమార్ రెడ్డి, సేవాసమితి చైర్ పరసన్ దొడ్ల ఆదిలక్ష్మి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, సభ్యులు నల్లూరు రామకృష్ణ, సతీష్ సింగ్, జె.బి కళాశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

అందరి సహకారంతో అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే మేకపాటి

విశాలాంధ్ర-ఆత్మకూరు : ఆత్మకూరు నియోజకవర్గాన్ని అందరి సమిష్టి సహకారంతో సమ గ్రాభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపల్ పరిధిలోని 8వ వార్డు కౌన్సిలర్ పుచ్చలపల్లి రాధికారెడ్డి నివాసంలో ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆత్మకూరు డెవలప్ మెంట్ ఫోరం ఏర్పాటు చేసి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని అభిమానులు ఏర్పాటు చేసిన కేక్ ను ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి ఆయన కట్ చేసి అందరికి అందచేశారు.ఈ కార్యక్రమంలో జెసీయస్ కన్వీనర్ డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య, పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, సొసైటీ బ్యాంక్ మాజీ చైర్మన్ నాగులపాటి ప్రతాప్ రెడ్డి, యువ నాయకులు నోటి వినయ్ కుమార్ రెడ్డి, కొండా వెంకటేశ్వర్లు వైఎస్సార్సీపీ నాయకులు ఆంద్రా సుబ్బారెడ్డి, పుచ్చలపల్లి రవి రెడ్డి, షేక్ రహీం, బడే నరేంద్రరెడ్డి, లెక్కల జయపాల్ రెడ్డి, తోడేటి మణి, హరికిషోర్ రెడ్డి, కలాం, తదితరులు ఉన్నారు.

సిద్దు ఆధ్వర్యంలో తుఫాన్ బాధితులకు సాయం

విశాలాంధ్ర - కావలి : జనపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు మిచాంగ్ తుఫాన్ బాధితులకు అండగా జనసేన నాయకులు సిద్దు నిలిచారు. కాపు నాయకులు తోట శేషయ్య, బెల్లంకొండ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. మూడు రోజుల నుండి జనసేన నాయకుడు సిద్దు జనసైనికులతో కలసి కావలి నియోజకవర్గంలోని బోగోలు మండలం, కావలి రూరల్ మండలం, కావలి పట్టణంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ప్రవీణ్, సాయి, ఈశ్వర్, శశి, సురేష్,పాల్గొన్నారు.

పేద పిల్లల్ని సంరక్షిద్దాం

విశాలాంధ్ర - కావలి : పేద పిల్లల్ని సంరక్షిద్దాం, మంచి విద్యను అందిద్దాం అని డాక్టర్ బి సతీష్ - డాక్టర్ పి ఉషారాణి దంపతులు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక పట్టణం సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో ఆ సంస్థ సంరక్షణలో ఉన్న 28 మంది పిల్లలకు నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు బియ్యం, పిల్లల భవిష్యత్తు అవసరాల నిమిత్తం వారి పేర్ల మీద పోస్టాఫీసులో ప్రతి నెలా 1000 రూ నగదు జమ చేస్తున్న పాస్ పుస్తకాలను అందజేశారు. సంస్థ సంరక్షణలో ఉన్న శివ నాగేశ్వరికి ఘనంగా పుట్టినరోజు వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉషా నర్సింగ్ హోమ్ వైద్యులు డాక్టర్ బి సతీష్ - డాక్టర్ పి ఉషారాణి, సంస్థ సభ్యులు యమ్ అజిత్ బాబు, విశ్రాంత బిసి సంక్షేమాధికారి షేక్ ఖాదర్ భాషా, యమ్ వి యన్ ప్రసాద్ రావు, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు.

కాకర్ల ట్రస్ట్ చెవిటి మిషన్ల ఉచిత పంపిణీ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : వింజమూరు మండల కేంద్రంలోని కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో చెవి ముక్కు గొంతు సమస్యలతో బాధపడుతున్నవారి కోసం అనుభవజ్ఞులైన డాక్టర్ల చే వైద్యసేవలందించుటకు మెగా ఈఎన్‌టీ మెడికల్ క్యాంపును ఉదయగిరి నియోజకవర్గం తెలుగుదేశం నాయకులు,కాకర్ల ట్రస్ట్ వ్యవసా ్థపకులు కాకర్ల సురేష్ ఏర్పాటు చేయగా.ఉదయగిరి నియోజకవర్గం నలు మూలలు నుండి చెవి ముక్కు గొంతు వైద్యం నిమిత్తం మెడికల్ క్యాంపుకు 300కు పైగా విచ్చేసి వైద్యపరీక్షలుచేయించుకున్నారు. వీరిలో వినికిడి లోపం ఉన్న వారిని గుర్తించి రూ.5 వేలు (ఒక్క మిషన్) విలువ కలిగిన చెవిటి మిషన్లను 100కు పైగా ఉచితంగా అందించారు.ఈ కార్యక్రమంలో చెవి ముక్కు గొంతు వైద్యులు డాక్టర్ రాధా కృష్ణ, కాకర్ల ట్రస్ట్ సిఈ ఓ కాకర్ల వెంకట్, చంద్ర మౌళి, డబ్బుగుంట .బుజ్జయ్య, కొండా రెడ్డి, మద్దూరి శ్రీనివాసుల రెడ్డి, తోకలమాల్యాద్రి, తలపనేని మధులు పాల్గొన్నారు.

కావలి కాల్వకు సోమశిల నీటిని కేటాయించాలి

విశాలాంధ్ర-జలదంకి: కావలి కాలువ ఆయకట్టు అంతటికి సోమశిల ప్రాజెక్ట్ నీటిని విడుదల చేసి పంటలు పండేందుకు అధికారులు ప్రజాప్రతినిధులు తగిన చర్యలు తీసుకోవాలని తెలుగు దేశం పార్టీ మండల కన్వీనర్ పులిగుంట మధుమోహన్ రెడ్డి కోరారు. మిచౌ%శీ%గు తుఫాన్ కు ముందు ఐ ఏ బి సమావేశం జరిగిందని, ఈ సమావేశం జరిగే సమయానికి సోమశిల ప్రాజెక్టులో 30 టీఎంసీల నీరు ఉందని, ఈ నీటిని డెల్టా ప్రాంతానికే ఇచ్చే విధంగా తీర్మానం చేశారన్నారు. అయితే ఇటీవల తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాలకు సోమశిల జలాశయంలో దాదాపు 7 టీఎంసీల నీరు చేరిందని, ఐదు టీఎంసీల నీటిని కావలి కాలువ ఆయకట్టు ప్రాంతానికి కేటాయిస్తే కావలి కాలువ చివరి ఆయకట్టు వరకు పంటలు పండుతాయి అని అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన జలదంకి లోని టిడిపి కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాదిరెడ్డి సుబ్బారెడ్డి, ఏగూరి రఘు, మారు బోయిన నారాయణ, దేవరపల్లి రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ లబ్ధి కోసమే ఆరోపణలు

38వ డివిజన్ వైసిపి అధ్యక్షులు దాసరి రాజేష్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: రాజకీయ లబ్ధి కోసమే తనపై అవాస్తవ ఆరోపణలు చేస్తున్నారని స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ ఇంచార్జ్ దాసరి రాజేష్ పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ పరిధిలోని శోధన్ నగర్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ 38వ డివిజన్‌లో తుఫాను వల్ల ప్రజలు ఎక్కువగాఇబ్బందులుఎదుర్కొంటున్న ప్రాంతంలో ముందుగా సహాయక చర్యలు ముమ్మరం చేసి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయడం జరిగిందని దాసరి రాజేష్ తెలిపారు.కొందరు రాజకీయ లబ్ధి కోసం అసత్య ఆరోపణలు చేశారని ఆ ఆరోపణలో ఎటువంటి వాస్తవాలు లేవని పేర్కొన్నారు. కేవలం తెలుగుదేశం పార్టీ ఆడే డ్రామాలో భాగంగా మాజీ మేయర్ నంది మండలం భానుశ్రీ చేత కల్పితాలతో కూడిన అవాస్తవాలను ఆరోపణల రూపంలో తమపైన చేయడం తప్ప ఏ మాత్రం వాస్తవం లేదన్నారు. తమను వ్యక్తిగతంగా దెబ్బతీయడానికి నంది మండలం భానుశ్రీ ఆరోపణలు చేశారని దాసరి రాజేష్ తెలిపారు. తాను మద్యం సేవించి ఆమెను దుర్భాషలాడినట్లు, దాడి చేసినట్లు ప్రచారం చేశారన్నారు. నందిమండలం భానుశ్రీ మేయర్ గా ఉన్నప్పుడు స్వయంగా ఆమె యజమానిగా ఉండి మద్యం బార్లను నడిపిన సందర్భాన్ని మర్చిపోతే ఎట్లా అని దాసరి రాజేష్ ప్రశ్నించారు. ఉన్నతమైన పదవిలో ఉండి మద్యం బార్లు నడిపి ప్రజలను అనారోగ్యంకు గురిచేసిన నువ్వా నా గురించి మాట్లాడేది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 38వ డివిజన్లో తుఫాను సహాయక కార్యక్రమాలను ఎక్కడ కూడా నిర్లక్ష్యం చేయకుండా ముందుగా ఎక్కడ అవసరమో అక్కడ క్లియర్ చేసి తర్వాత మిగిలిన ప్రాంతాల్లో కూడా శరవేగంతో చేస్తున్నామని అందులో ఎటువంటి జాప్యం గాని నిర్లక్ష్యంగాని జరగలేదని దాసరి రాజేష్ తెలిపారు. భానుశ్రీ ఉంటున్న నివాసంను కాలువ ఆక్రమించి కట్టారన్నారు. తాను డివిజన్లో రెండుసార్లు గెలిచానని దమ్ముంటే భానుశ్రీ డివిజన్లో పోటీ చేసి గెలవాలని సవాల్ విసిరారు. ఈ మీడియా సమావేశంలో 38వ డివిజన్ వైఎస్ఆర్సిపి నాయకులు అలీమ్ భాయ్, ఖలీల్ భాయ్, సర్దార్, బషీర్, ఫరీదా, ఉమియా, మల్లిక, జ్యోతి, షెహారాజ్,సునీల్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి పోస్టులకు దరఖాస్తులు చేసుకోండి

అర్బన్ సిడిపిఓ ఎం ఎం.అన్నపూర్ణ

విశాలాంధ్ర బ్యూరోనెల్లూరు:శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, నెల్లూరు ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ పోస్టులు భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు చేసుకునేందుకు ఆహ్వానిస్తున్నామని సిడిపిఓ ఎం అన్నపూర్ణ తెలిపారు. శనివారం నుండి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైందని, పూర్తి చేసిన దరఖాస్తు తో పాటు తగిన అర్హత కలిగిన ధ్రువీకరణ పత్రాలను జతచేసి ఈ నెల 19వ తేదీ సాయంత్రం లోపు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. శనివారం ఆమె తన కార్యాలయంలో నెల్లూరులోని తన కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ నెల్లూరు అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కార్యకర్త ఒకటి, అంగన్వాడి సహాయకులు 10 పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆమె స్పష్టం చేశారు. అర్హత కలిగిన అభ్యర్థులు తమ పంచాయతీ లేద వార్డు పరిధిలోని గ్రామా లేద వార్డు సచివాలయములలో ఆన్ లైన్ పద్ధతి దరఖాస్తుచేసుకోవలెనని సూచించారు. అంగన్ వాడి కార్యకర్తలు, అంగన్ వాడి సహాయకులు పోస్టులకు దరఖాస్తు చేసుకోను అభ్యర్థులకు ప్రకటిత అర్హత కల్గి ఉండాలని ఆమె పేర్కొన్నారు. పదవ తరగతి పాస్ కాబడి ఉండవలెనని, ఈ ఏడాది జూలై 1వ తేదీ నాటికి 21 సం" లు నిండి 35 సం"లు లోపు వయస్సు కలిగిన వారై ఉండవలెనని, స్థానిక వివాహిత మహిళా అయి ఉండవలెనని. అవివాహితులు అనర్హులని ఆమె పేర్కొన్నారు.. అలాగే ఖాళీగా ఉన్న పోస్టుల ఎంపిక ప్రక్రియ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రూల్ ఆఫ్ రిజర్వేషన్ మేరకు జరుగుతుందని కావున తమ ప్రాంతములో ఖాళీగా ఉన్న పోస్టులకు ఏ కులము నిర్ణయించబడినదో సదరు కులము వారు మాత్రమే దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని ఆమె స్పష్టం చేశారు. యస్.సి, యస్.టి హ్యాబిటేషన్స్ లోని పోస్టులకు వారు యస్.సి, యస్.టి అభ్యర్థులు మాత్రమే అర్హులని ఉన్నారు. యస్.సి మరియు యస్.టి హ్యాబిటేషన్స్ లోని పోస్టులకు పదవ తరగతి పాస్ కాబడిన వారు ఎవరు లేని యడల తదుపరి తరగతులవారు అర్హులన్నారు. 21 సం" లు నిండి 35 సం"లు లోపు వయస్సు కలిగిన వారు లేని యడాల 18 సం" లు నిండిన వారు అర్హులని, అప్పర్ ఏజ్ నందు మినహాయింపు లేదని ఆమె స్పష్టం చేస్తారు. ఖాళీల వివరాలను నెల్లూరు అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని గ్రామ లేద వార్డు సచవాలయాల నోటీసు బోర్డులో ప్రచురించడం జరిగిందన్నారు. పూర్తిచేసిన దరఖాస్తు తో పాటు కుల ధ్రువీకరణ, స్థానికత, విద్యార్హత, వివాహ స్థితి, ఆధార్ కార్డు తదితర ధ్రువీకరణ పత్రాలను జతచేసి తప్పనిసరిగా ఆన్లైన్ పద్ధతిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని ఆమె స్పష్టం చేశారు.

కనుల పండుగగా ఆది దంపతుల కల్యాణం

విశాలాంధ్ర - ఉలవపాడు :మండల పరిధిలోని కరేడు లో వేంచేసి ఉన్న శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత కాళహస్తీశ్వరస్వామి వార్ల కళ్యాణ మహోత్సవం కనుల పండుగగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో లో నిర్వహించే కళ్యాణ మహోత్సవం ఆదివారం నిర్వహించారు .ఈ మోహోత్సవానికి అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.కల్యాణ మహోత్సవం అనంతరం అలయకమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు అందజేశారు

బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ

విశాలాంధ్ర-కందుకూరు రూరల్:పట్టణంలోని 7వ వార్డులోని విక్కిరాలపేట రోడ్డు, ప్రతిభ డిగ్రీకాలేజీ ప్రాంతాల్లో ముస్లిం సోదరుల ఇళ్లకు వెళ్లి పార్టీ మేనిఫెస్టోను వివరిస్తూ బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులు ఆప్యాయంగా నాగేశ్వరరావుని ఇంటికి ఆహ్వానించి, ఈ ప్రభుత్వంలో ఎదురైన ఇబ్బందులు, స్థానిక సమస్యల గురించి చెప్పుకున్నారు. ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు ముస్లింల పక్షపాతి అని, మైనారిటీ కుటుంబాల అభివృద్ధే లక్ష్యంగా దుల్హన్, విదేశీ విద్య, రంజాన్ తోఫా, మైనార్టీ కార్పొరేషన్ రుణాలు, ఇమామ్, మౌజం లకు జీతాలు ఇంకా అనేక పథకాలు అమలు చేశారని వారికి గుర్తు చేశారు. ముస్లిం సమాజాన్ని జగన్మోహన్ రెడ్డి కేవలం ఓటు బ్యాంకుగా చూడడం, గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలు నిలిపివేయటం తప్ప ఏమి చేయలేదని ఆయన విమర్శించారు. వైసిపి పాలనలో రాజధాని లేకుండా చేసిన విషయాన్ని, జగన్ ఉత్తుత్తి హామీలను గుర్తు చేస్తూ, ఈ నాలు గున్నరేళ్లలో పెరిగిన ధరలు,పెంచిన చార్జీలు, పన్నుల గురించి ముస్లిం మహిళలకు వివరించారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో, కందుకూరు పట్టణంలో ముస్లింలకు ఏయే పథకాల ద్వారా ఎంత లబ్ధి చేకూరిందో అంకెలతో సహా ఆయన వివరించారు. రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో అమలు చేయబోయే తన మేనిఫెస్టో లోని అంశాలను, ప్రతి ఇంటికి అందించబోయే లబ్ధిపై హామీ ఇస్తూ, షూరిటీ బాండ్లను అందజేశారు. 7వ వార్డులో నాలుగు నెలల క్రితం నిర్మించిన డ్రైనేజీ కాలువ అప్పుడే దెబ్బతిన్న విషయాన్ని స్థానికులు తెలపగా నాగేశ్వరరావు పరిశీలించారు. మున్సిపాలిటీ పరిధిలో నాణ్యత లేకుండా ఇంత దారుణంగా పనులు చేస్తుంటే, ఎమ్మెల్యే నిద్రపోతున్నారా అని ఘాటుగా ప్రశ్నించారు. ఎమ్మెల్యే అనుచరులు నాసిరకంగా పనులు చేయడం, మున్సిపల్ కమిషనర్ వారికి వత్తాసు పలుకుతూ బిల్లులు చేయడం చూస్తుంటే అందరూ కుమ్మక్కై ప్రజాధనాన్ని దోచుకుంటున్నట్లు స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు.తనను ఒక కుటుంబ సభ్యుడిగా ఆదరించి, రాబోయే ఎన్నికల్లో ఆశీర్వదించి గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం పార్టీ నాయకుడు యూనస్ ఇంట్లో జరిగిన దువా కార్యక్రమంలో నాగేశ్వరరావు పాల్గొనగా, మత పెద్దలు ఆయనను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, వార్డు అధ్యక్షుడు గౌస్ బాషా, ఇతర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

108లో ప్రసవం.. తల్లి బిడ్డ క్షేమం

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: వలేటివారిపాలెంమండలం నేకుండమ్మా నాంపురం గ్రామానికి చెందిన మల్లెం కొండమ్మ ను 2వకాన్పు నిమిత్తం పురిటి నొప్పులు రావడంతో108 అంబులెన్స్ పొన్నలూరుకి ఫోన్ చేశారు పొన్నలూరుఅంబులెన్స్ సిబ్బంది నూక నాంపురంగ్రామానికి చేరుకొని వారిని కందుకూరు గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ కి తరలించి మరలా అక్కడినుండి ఒంగోలు రిమ్సుకు తరలిస్తున్న క్రమంలో నొప్పులు ఎక్కువ కావడంతో అంబులెన్స్ సైడ్ ఆపి కాన్పు చేయడం జరిగింది. పండంటి ఆడబిడ్డజన్మించడం జరిగినది అంబులెన్స్ సిబ్బంది చాకచక్యంతో డెలివరీ చేయడం జరిగినది తల్లి బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉన్నారు. అంబులెన్స్ సిబ్బంది ఈఎంటి మీనిగ ప్రసాదు పైలెట్ జి.నాగరాజును మల్లెం కొండమ్మ కుటుంబ సభ్యులు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు . ప్రకాశం డిస్ట్రిక్ట్ మేనేజర్ విజయకుమార్, కనిగిరి డివిజన్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ శివరాం 108 సిబ్బందిని అభినందించారు.

పల్లెకి పోదాం కార్యక్రమం విజయవంతం చేయండి:పరిటాల

విశాలాంధ్ర-ఓలేటివారిపాలెం: కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని కలవల్ల సచివాలయం పరిధిలో 11వ తేదీ సాయంత్రం మూడు గంటలకు ఈ రాష్ట్రానికి జగనన్న ముఖ్యమంత్రి ఎందుకు కావాలనే కార్యక్రమం జరుగుతుందని వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షుడు పరిటాల వీరస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జడ్పిటిసి ఎంపీటీసీలు మండల జెసిఎస్ కన్వీనర్లు సచివాలయ కన్వీనర్లు సర్పంచులు గృహసారథులు వైసీపీ నాయకులు కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఆదాల చొరవతో ఇందిరమ్మ కాలనీలో పైపులను ఏర్పాటు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:మిచాంగ్ తుఫాను ప్రభావంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న 24వ డివిజన్ ఇందిరమ్మ కాలనీని జోరు వానలో ఆ ప్రాంతాన్ని సందర్శించి ఇళ్లల్లోకి చేరిన వర్షపు నీటిని బయటికి పంపేందుకు పరిష్కార మార్గం చూపుతానని మాట ఇచ్చిన ఎంపీఆదాల ప్రభాకర్ రెడ్డి మూడు రోజులు తిరక్కుండానే మాట నిలబెట్టుకున్నాడు. నీరు బయటకెళ్లేందుకు అడ్డంగా ఉన్న కాలువల పూడికను తొలగించి అవసరమైన ప్రాంతాల్లో పైప్ లైన్లను ఏర్పాటు చేయడం జరిగింది. ఇళ్లల్లోకి వెళ్ళేందుకు ఎటువంటి ఇబ్బంది పడకుండా పైపులైన్లను అమర్చి, వర్షపు నీరు వెళ్లేందుకు పైపులను వేయడం జరిగింది.ఇందిరమ్మ కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి సూచనల మేరకు బివి రమణారెడ్డి, 24వ డివిజన్ ఇంచార్జీలు ఉడత మురళి యాదవ్, నీళ్ల సునీల్ యాదవ్, ఇసనాక సురేందర్ రెడ్డి, నాయకులు చిట్టమూరు విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీకొలను సురేందర్ రెడ్డిలు ఇందిరమ్మ కాలనీలో దగ్గరుండి పనులను పరిరక్షించారు. ఇందిరమ్మ కాలనీ ప్రజల ఇబ్బందులను స్వయంగా చూసిన ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి వెంటనే స్పందించి పైపులైన్లు ఏర్పాటు చేయడం పట్ల 24వ డివిజన్ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఆ డివిజన్ ఇన్చార్జిలు, నాయకులు తెలిపారు.

కావలి కాలువకు సోమశిల జలాలను కేటాయించి

జలదంకి మండల రైతాంగాన్ని ఆదుకోండి



విశాలాంధ్ర-జలదంకి :కావలి కాలువ పరిధిలో మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాలకు చెరువులన్నీ దాదాపుగా నిండిపోయాయని, ఒకటి అర చెరువులో మాత్రం దాదాపుగా ముప్పావు వంతు నీటితో ఉన్నాయని జలదంకి వైఎస్ఆర్సిపి నాయకులు సురే శేషారెడ్డి అన్నారు. బోర్లు ఉన్న రైతులు ఎప్పటికీ నారు మడులు సిద్ధంగా చేసుకుని వరి నాటేందుకు సిద్ధమయ్యారన్నారు. కొన్ని చెరువుల కింద పంటలు పండుతాయని మరికొన్ని చెరువులకు ఇంకొంచెం నీరు వస్తే తప్ప పంటలు పండే పరిస్థితి లేదన్నారు. జలదంకి మండలంలోని బ్రాహ్మణక్రాక మేజర్, గౌరవరం మేజర్, సోమవారపాడు మేజర్ల కింద సోమశిల డైరెక్ట్ ఆయకట్టు పరిధిలో రైతన్నలు పంటలు పండించుకుంటారన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు సోమశిల జలాశయంలో పెరిగిన నీటిని కనీసం ఐదు టీఎంసీలు కావాలి కాల్వకు కేటాయిస్తే కావలి కాలువ పరిధిలో ఉన్న రైతన్నలంతా పంటలు పండించుకుంటారని ఈ దిశగా జిల్లా కలెక్టర్, సోమశిల అధికారులు చర్యలు తీసుకొని కావాలి కాలువ పరిధిలోని రైతాంగాన్ని ఆదుకోవాలని శేషారెడ్డి విజ్ఞప్తి చేశారు.

విద్యుత్ పునరుద్దరించిన విద్యుత్ శాఖ అధికారులు

విశాలాంధ్ర- వలేటివారిపాలెం :వలేటవారిపాలెం మండలం నేకు నాంపురం గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు పిల్లకుంట లో ఉన్న విద్యుత్ స్తంభం పై ఉన్న జంపర్లు, వైర్లు దెబ్బతిన్నాయి. ఈ క్రమంలో గ్రామంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. సమస్యను గుర్తించిన సర్పంచ్ కొల్లూరి లక్ష్మమ్మ, గోవిందయ్య ఆధ్వర్యంలో సచివాలయం సమీపంలోని పిల్ల కుంటలో నీళ్ళు ఉన్నప్పటికీ, స్థానికుల సహకారంతో సచివాలయం విద్యుత్ సిబ్బంది మనోహర్, నాగేశ్వర రావు ఆదివారం మరమ్మత్తులు చేశారు. దీంతో గ్రామస్తులు విద్యుత్ శాఖ సిబ్బందిని, చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించిన సర్పంచును అభినందించారు.

వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

విశాలాంధ్ర - ఉలవపాడు : కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు అవగాహన కలిపించే కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన విక సిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం ఉలవపాడు లో నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలోమండల విద్యాశాఖ అధికారి ఎం వివి ప్రసాద్ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలైన సమగ్ర శిక్ష నిర్వహణ, కేజీబీవీ, మధ్యాహ్న భోజన పథకము, మహిళా సంక్షేమం, మోడల్ స్కూల్స్ నిర్వహణ, స్కిల్ డెవలప్మెంట్, వృత్తి విద్య శిక్షణ కార్యక్రమాలు బాలిక సంక్షేమ కార్యక్రమాలు మొదలగు వాటికి కేంద్ర ప్రభుత్వం ఎక్కువ మొత్తం వెచ్చించి నిర్వహిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి బి జ్యోతి, తిరుమల జ్యోతి, కార్యదర్శి విజయమ్మ చాకిచర్ల డాక్టర్ సింధు ప్రియా, ఐసీడీఎస్, ఉజ్వల, హౌసింగ్ డిపార్ట్మెంట్లు, కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి తెలియజేశారు.

వైభవంగా మహారుద్రాభిషేకం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: సింహపురి ధార్మిక సంస్థ ఆధ్వర్యంలో కార్తీకమాస మహా రుద్రాభిషేకంనెల్లూరు నగరం బాలాజీ నగర్‌లోని త్యాగరాజ కళ్యాణ మండపంలో అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమాలు సంస్థ వ్యవస్థాపకులు, మాజీ కార్పొరేటర్ ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్తీక మాసం పురస్కరించుకొని... తాత్కాలిక శివలింగానికి 121 రుద్రసూక్త పారాయణలతో మహా లింగార్చన, మహారుద్రాభిషేకం కన్నుల పండువగా నిర్వహించారు. అదే విధంగా 11 రకాల ద్రవ్యాలతో స్వామి వారికి విశేష అభిషేకం, ప్రత్యేక పూజలుచేశారు. శివనామస్మరణలతో కళ్యాణ మండపంమారుమోగిపోయింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాజీమంత్రి,పొంగూరునారాయణ, టీడీపీరాష్ట్రప్రధాన కార్యదర్శికోటంరెడ్డిశ్రీనివాసులురెడ్డి,టీడీపీబీసీసెల్ రాష్ట్ర నాయకులు ధర్మవరం సుబ్బారావు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనూరాధ, విజయభాస్కర్ రెడ్డి..విజేత రెడ్డి టీడీపీ నాయకులు శ్రీనివాసులునాయుడు, చౌదరి, సంధ్య తదితరులు విచ్చేశారు. ఈ కార్యక్రమానికి సుమారు 3500 మంది తరలి వచ్చి...స్వామి వారిని దర్శించి తరించారు. శ్రీశైలం నుంచి ప్రత్యేకంగా తెప్పించిన ప్రసాదాన్ని భక్తులకి పంపిణీ చేశారు. అనంతరం మాజీ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ ఇలాంటి మంచి కార్యక్రమాల్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని సింహపురి ధార్మిక సంస్థనిర్వాహకుల్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం నా అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.ప్రజలందరూ ఆయూర్ ఆరోగ్యాలు..అష్టైశ్వర్యాలతో జీవించాలని ఈశ్వరుడిని ప్రార్థించడం జరిగిందన్నారు. భువనేశ్వరి ప్రసాద్ రాజకీయాల్లోనూ నిక్కచ్చిగా ఉంటారని కొనియాడారు. టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ప్రసాద్ ఇంత మంచి దైవ కార్యక్రమం నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. నిజాయితీ పరుడు ప్రసాద్ అని కొనియాడారు. రాజకీయాలు నాకు వద్దన్నారు. ప్రజా సేవకుడుగానే ప్రజలకి సేవలు చేసుకుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, ధార్మిక సంస్థ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

కాకాణి...నీది నోరా లేక డ్రైనేజీ కాలువ..?

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: అంత పచ్చిగా, నిస్సిగ్గుగా, ఎవరేమైనా అనుకుంటారన్న ఆలోచన కూడా లేకుండా అబద్దాలు ఎలా మాట్లాడుతావయ్యా..?తుఫాన్ ధాటికి చిన్నభిన్నమైన గ్రామాలను, ప్రజలను ఆదుకోవడం మాని టిడిపి నేతలు సర్వేపల్లిలో పర్యటించలేదంటూ అసత్యపు ప్రచారాలతో రాజకీయ పబ్బం గడుపుకోవాలనుకుంటున్నావా ..?సోమవారం వర్షాలు ఆగితే మంగళవారం నుంచి టీడీపీ నేతలు సర్వేపల్లిలో విస్తృతంగా పర్యటిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకొని వారికి భరోసా కల్పిస్తున్నారు.మంగళవారం నాడు సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకులతో కలిసి అనికేపల్లి పంచాయతీ ఆదాల నగర్ లో పర్యటించి బాధితులకు 5 కేజీల చొప్పున బియ్యం పంపిణీ చేశారు. బుధవారం సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకులతో కలిసి పూడిపర్తి పంచాయతీలోని ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో పర్యటించి బాధితులను పరామర్శించారు.గురువారం నాడు సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నాయకులతో కలిసి తిరుమలమ్మపాలెం గ్రామానికి పడవలో వెళ్లి ప్రజలను పరామర్శించారు.శుక్రవారం రోజు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి నాయకులతో కలిసి పొదలకూరు మండ లం లోని బిరదవోలు, కళ్యాణపురం, పార్లపల్లి గ్రామాల్లో పర్యటించి రైతులకు ధైర్యం చెప్పారు.

స్పందన వేదికను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర- నెల్లూరు కార్పొరేషన్ : ప్రజా సమస్యల పరిష్కార వేదికగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కమీషనర్ వికాస్ మర్మత్ ఆకాంక్షించారు. సోమవారం నగర పాలక సంస్థ కార్యాలయం ఎ.పి.జె. అబ్దుల్ కలామ్ సమావేశ మందిరంలో ఉదయం 10.00 గంటలకు జరిగే స్పందన వేది కలో ప్రజలు వారి సమస్యల పరిష్కారం కోసం కార్యాలయంలో కమీషనర్ ను నేరుగా కలిసి సమస్యలను ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అందుకున్న సమస్యలను వీలున్నంత త్వరగా పరిష్కారం అందించేందుకు అన్ని విభాగాలను సమన్వయం చేసుకొని కృషి చేస్తామని తెలిపారు.

కృష్ణ చైతన్యవిద్యాసంస్థల స్పోర్ట్స్ మీట్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరు ఏసి సుబ్బారెడ్డి స్టేడియంలో కృష్ణ చైతన్య జూనియర్ కళాశాలల స్పోర్ట్స్ మీట్ ఫైనల్స్ ఆదివారం జరిగాయి ఈ కార్యక్రమానికి విద్యా సంస్థల చైర్మన్ ఆర్‌వి కృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ క్యాడేట్స్ అతిథులకు గౌరవ వందన సమర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఒలంపిక్ జ్యోతిని వెలిగించి ఫైనల్స్ క్రీడలను ప్రారంభించారు.గతమూడురోజులుగా జరుగుతున్న కృష్ణ చైతన్య జూనియర్ కళాశాల ఇంటర్ స్పోర్ట్స్ మీట్ లో భాగంగా విద్యార్థినీ విద్యార్థులకు కోకో,కబ్బాడి,క్యారమ్స్, చెస్, క్రికెట్, వాలీబాల్, అథ్లెటిక్స్ క్రీడలు నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ ఆర్వి కృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డిలు మాట్లాడుతూగత 26 ఏళ్లుగా కృష్ణ చైతన్య విద్యాసంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూఎంతో క్రమశిక్షణతో విద్యాసంస్థలను నిర్వహిస్తున్నామని తెలిపారు.కృష్ణ చైతన్య విద్యాసంస్థల్లో విద్యార్థులకు,విద్యతో పాటుక్రీడలకు కూడా ప్రత్యేకంగా ప్రోత్సాహం అందిస్తున్నామని చెప్పారు.విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వలన మానసిక ఉల్లాసంతో పాటుశారీరక దృఢత్వం అలవరడంతో వారెంతో చురుగ్గా ఉంటారని తెలిపారు.గెలుపోటములతో సంబంధం లేకుండా విద్యార్థులు ప్రతి ఒక్కరుఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగాక్రీడాపోటీల్లోపాల్గొంటున్నారని తెలిపారు.తమ సంస్థల్లో చదువుకున్న విద్యార్థుల, పిల్లలు ఈ రోజు కృష్ణ చైతన్య విద్యా సంస్థల్లో చదువుతుండడం తమకెంతో ఆనందంగా ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కృష్ణ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ రానా ప్రమోద్ రెడ్డి, కళాశాలల డీన్లు శిరీష్, రామాంజనేయులు రెడ్డి, సుధారాణి, రాంగోపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్స్,అధ్యాపక సిబ్బంది.ఎంతో శ్రమించి స్పోర్ట్స్ మీట్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు .

జాతీయ తైక్వాండో పోటీల్లో అదాని వరల్డ్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్రబ్యూరోనెల్లూరు: జాతీయ తైక్వాడ్ పోటీలలో అదాని వరల్డ్ స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభ చూపి పథకాలను కైవసం చేసుకున్నారు. ఆదివారం బెంగళూరు లోనిర్వహించిన ఈటోర్నమెంట్‌లో8 రాష్ట్రాలనుండి300 పాఠశాలల నుండి 1800 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు.ఈ టోర్న మెంట్‌లో అదానీ వరల్డ్ స్కూల్ విద్యార్థులు పాల్గొని గోల్డ్, సిల్వర్, కాంస్య పతకాలను కైవసం చేసుకోవడం పట్ల ప్రిన్సిపల్ సిరియాల సత్యనారాయణ హర్ష వ్యక్తం చేశారు. అలాగే అదాని కృష్ణపట్నం పోర్టు సీఈవో జి జె రావు కార్పొరేట్ అఫైర్స్ హెడ్ జి వేణుగోపాల్ ఇతర ఉన్నతాధికారులు విజేతలను అభినందించారు. అదాని వరల్డ్ స్కూల్ నుంచి పాల్గొన్న ఐదు మంది విద్యార్థులు పథకాలు సాధించడం విశేషం. లాస్య ప్రియ అండర్ (14) 44 కేజీల విభాగంలో గోల్డ్ మెడల్ సాధించగాఅసువినేష్ అండర్ (14) 61 కేజీల విభాగంలో గోల్డ్ మెడల్ విజేతగా నిలవడం జరిగింది. అలాగే సోమినిరజత పతకం,గురుత్తమ్- రజతపతకం,ప్రణయ్ - కాంస్య పతకంసాధించారు.

మాస్టర్ అథ్లెటిక్స్‌లో మూడు పథకాలు సాధించిన పద్మావతి

విశాలాంధ్ర - కావలి : ఈ నెల 8వ తేదీ నుండి 10వ తేదీ వరకు తిరుపతిలో నిర్వహించిన 42వ రాష్ట్ర స్థాయి మాస్టర్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ పోటీలలో కావలికి చెందిన వెటరన్ క్రీడాకారిణి డాకారపు పద్మావతి రెండు బంగారు, ఒక వెండి పతకాలను సాధించారు. 50 సంవత్సరాల విభాగంలో పాల్గొన్న పద్మావతి హేమర్ త్రో, డిస్కస్ త్రో లో బంగారు, త్రిపుల్ జంప్ లో వెండి పతకాలు సాధించారు. ఈ సందర్భంగా ఆదివారం పద్మావతి మాట్లాడుతూ తనకు శిక్షణ ఇచ్చిన విశ్రాంత వ్యాయమ అధ్యాపకురాలు కోటేశ్వరమ్మ, ప్రోత్సహించిన రెడ్ క్రాస్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

అభివృద్ధిని ఓర్వలేకే టీడీపీ నేతల డ్రామాలు : ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరు నగరంలో వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేస్తుంటే. మరోవైపు టిడిపి నేతలు ఎక్కడరహదారుల మంజూరయ్యాయో తెలుసుకుని శంకుస్థాపనలకు ముందు రోజు ధర్నాలు చేస్తూ డ్రామాలు చేస్తున్నారని నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు నెల్లూరు నగరంలోని 13వ డివిజన్ సింహపురి హాస్పిటల్ సెంటర్లో స్థానిక కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున ఆధ్వర్యంలో 30 లక్షల రూపాయలతో బీటీ రోడ్డు నిర్మాణపనులను ఆయన ప్రారంభించారు. ఈసం దర్భంగాఆయనమాట్లాడుతూ నెల్లూరు నగరాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలుపుతామన్నారు. మిచాంగ్ తుఫాన్ సమయంలో వరద ప్రాంతాల్లో నారాయణ తో సహా ఒక్క టిడిపి నేత కూడా కనిపించ లేదని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిరంతరం ప్రజలకు సేవలు అందించారన్నారు. వర్షాలు తగ్గిన తర్వాత టిడిపి నాయకులు తాము సేవ చేసినట్లు నాటకాలు చేస్తున్నారని విమర్శించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయంలోని నెల్లూరు నగర అభివృద్ధి జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నేతలు పాల్గొన్నారు.

తుఫాన్ బాధితులకు సహాయ సామాగ్రి పంపిణీ చేసిన రెడ్ క్రాస్

విశాలాంధ్ర - కావలి : స్థానిక కావేరికుంట గిరిజన కాలనీలో తుఫాన్ కారణంగా నష్టపోయిన 10 కుటుంబాలకు కావలి రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో తక్షణ సహాయసామాగ్రి ఆదివారం పంపిణీ చేసారు. రెడ్ క్రాస్ సెర్వ్ బృందం, టీమ్ సేవియర్స్ బృందాలు గుడిసెలపై టార్పాలిన్ పట్టలు కప్పి, రిలీఫ్ కిట్లను అందించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్ మాట్లా డుతూ మిచౌంగ్ తుఫాన్ కారణంగా మునకకు గురై పునరావాస కేంద్రాలలో ఉన్న గిరిజన కుటుంబాల వారికి రెడ్ క్రాస్ రాష్ట్రశాఖ, జిల్లా శాఖల సహకారంతో టార్పాలిన్ పట్టలు, హైజిన్ కిట్లను అందజేసినట్లు తెలిపారు. రాబోయే రెండు మూడు రోజులలో ఇతర గిరిజన కాలనీలకు కూడా సహాయ సామాగ్రి అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ప్రతినిధులు గంధం ప్రశాంన్నాంజనేయులు, హరినారాపరెడ్డి, స్వర్ణలత, ప్రసాద్, టీమ్ సేవియర్స్ సభ్యులు ప్రణీత్, కీర్తి, సౌందర్య, వినీల్, రెడ్ క్రాస్ సామజిక అత్యవసర స్పందన వాలంటీర్స్ విభాగం సభ్యులు మధుసూర్య, సాయికుమార్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా కాప్స్ రాక్స్ బలిజ కార్తీక వనభోజనాలు

శివునికి మాజీ మంత్రి నారాయణ, రమాదేవి దంపతుల అభిషేకం

- కాపుల అభ్యున్నతికి పాటుపడింది.. తెలుగుదేశం ప్రభుత్వమే

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరులో కాపు భవనం నిర్మాణానికి స్థలంతో పాటు నిధులు కూడా కేటాయించాం2024 ఎన్నికల్లో ప్రజలందరు ఆశీర్వదించి గెలిపిస్తే మిగిలిన అభివృద్ధిపనులన్నీ పూర్తి చేస్తాం. నెల్లూరు కస్తూరిభాకళాక్షేత్రంలో నారాయణ దంపతులను వేదపండితులు ఘనంగా ఆశీర్వదించారు.నెల్లూరు కస్తూరిభాకళాక్షేత్రంలో కాప్స్ రాక్స్ బలిజ ఆధ్వర్యంలో కార్తీక మాస వనభోజనాలు అట్టహాసంగా ఏర్పాటు చేశారు. కాప్స్ రాక్స్ బలిజ ఆహ్వానం మేరకు కార్తీకమాస వనభోజనాలు కార్యక్రమాలకు హాజరైన మాజీ మంత్రి పొంగూరు నారాయణ, రమాదేవి దంపతులకు పూర్ణకుంభం చేతపట్టి వేదమంత్రాలతో అర్చకులు ఘనస్వాగతం పలికి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం నిర్వహించిన వ్రతం కార్యక్రమంలో పాల్గొన్న నారాయణ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కస్తూరిభాకళాక్షేత్ర ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శివలింగానికి వారు భక్తిశ్రద్ధలతో అభిషేకాలు చేశారు. తదనంతరం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించి కళాకారులను, చిన్నారులను వారు అభినందించారు. జ్యోతిప్రజ్వలన చేసి కార్తీక మాస వనభోజనాల కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి పొంగూరు నారాయణ, రమాదేవి దంపతులను గజమాలతో నిర్వాహకులు ఘనంగాసత్కరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ కాప్స్ రాక్స్ బలిజ ఆధ్వర్యంలో కార్తీక మాస వనభోజనాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ప్రపంచ వ్యాప్తంగా కాప్స్ రాక్స్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవకార్యక్రమాలను ఆయన అభినందించారు.

మారుతున్న కాలానికి అనుగుణంగా టెక్నాలజీని ఉపయోగించి సేవ చేస్తున్న కాప్స్ రాక్స్ ఫౌండేషన్ మరింత ఉన్నత స్థితికి చేరాలన్నారు. ఇందుకు తమవంతు సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. నెల్లూరు నగర పరిధిలో 3 ఎకరాల 40 సెంట్లలో కాపుభవనానికి స్థలం కేటాయించడం టీడీపీ ప్రభుత్వ హయాంలోనే జరిగిందన్నారు. అక్కడ కాపుభవనంతో పాటు నిరుపేదలకు వసతి భవనం కోసం డిజైన్ కూడా చేపట్టి ఫండ్స్ కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. రానున్న 2024లో ప్రజలందరి ఆశీస్సులతో తాము విజయం సాధించాక నెల్లూరులో మిగిలిన పనులన్నీ పూర్తి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ దఫా జరగనున్న ఎన్నికల్లో ప్రజలందరు ఆశీర్వదించాలనికోరారుఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు మామిడాల మధు , కాప్స్ రాక్స్ బలిజ నాయకులు, టీడీపీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.